నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్ సోమవారం 19,మే 2025

## మంచిర్యాలపై కక్ష ఎందుకు పీఎస్సార్?



**మంచిర్యాల-నవభూమి** :మంచిర్యాల ప్రజలపై ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుకు పగ, ద్వేషం, ఈర్ష్య ఎందుకో అర్థం కావడం లేదని, ఇష్టారీతిన వ్యవహరిస్తూ ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడని పనులు చేస్తున్నారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆరోపించారు. శనివారం మంచిర్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. మంచిర్యాలకు గుండెకాయలాంటి మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జి నిర్మాణం కోసం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 164 కోట్లు మంజూరు చేశారన్నారు. మం జూరు చేసిన బ్రిడ్జికి టెండర్ ప్రక్రియ, స్థలసేకరణ, అగ్రిమెంట్, మట్టి పరీక్షలు కూడా పూర్తయ్యాయని చెప్పారు. కానీ, గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం మారిన తర్వాత మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు దురాలోచనతో ఆ బ్రిడ్జిని మారుస్తూ, అక్కడ కాకుండా లక్ష్మీ టాకీస్‌బైపాస్, అమరవీరుల స్తూ పం మీదుగా రాళ్ల వాగు నుంచి రంగపేట, పాత మంచిర్యాల వరకు ఆరు వరుసలతో నిర్మించాలని నిర్ణయించారన్నారు. తాము తీసుకొచ్చిన నిధులు మార్చడమేగాకుండా వంతెన పనిని రద్దు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. మంచిర్యాల-అంత ర్గాం మధ్యన గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మిస్తే పెద్దపల్లి, కరీంనగర్, హైదరాబాద్‌లకు వెళ్లే వారికి 18 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, ప్రజలంతా ఇక్కడే బ్రిడ్జి నిర్మించాలని కోరుకుంటున్నారన్నారు. కానీ ఎమ్మె ల్యే ఒంటెద్దు పోకడలతో ఇక్కడి ప్రజలకు అన్యా యం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

## పోటీ పరీక్షల్లా ప్రశాంతంగా జరిగిన రేషన్ దుకాణ డీలర్ల అర్హత పరీక్ష

### 336 మంది అభ్యర్థులకు 31 మంది గైర్హాజరు

### పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ అమిత్







**మిర్యాలగూడ నవభూమి, మే 18:-** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 30 ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధర దుకాణాలకు డీలర్లను ఎంపిక చేసేందుకుగాను రాత పరీక్షను ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కెఎన్‌ఎం డిగ్రీ కళాశాలలో ఉద్యోగ పోటీ పరీక్షల్లా నిర్వహించారు. పరీక్ష ఉదయం ఉదయం 11 గంటల నుండి 1: 30గంటల వరకు ప్రశాంతంగా జరిగిందని అధికారులు పేర్కొన్నారు. నల్లగోండ జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పర్యవేక్షణలో పరీక్ష పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించారు.30 దుకాణాలకు 336 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 305 మంది అభ్యర్థులు పరీక్ష హాజరు కాగా 31 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటలకు పరీక్ష జరగనుండగా సమయానికి అరగంట,10 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ప్రతి అభ్యర్థినీ తనిఖీ చేసి పరీక్ష కేంద్రం గదుల్లోకి పంపించారు. పరీక్ష కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రాధమిక చికిత్స సదుపాయం, అభ్యర్థుల మొబైల్ భద్ర పరచే సెంటర్ ఏర్పాటు చేశారు.తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో పరీక్ష రాసే అవకాశం కల్పించారు. పరీక్ష నిర్వహణలో సబ్ కలెక్టరేట్ డిఏఓ ఎం.శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ, మాడ్గులపల్లి, తహసిల్దార్లు సంతోష్ కిరణ్, సురేష్, డిప్యూటీ తహసిల్దార్లు రజినీకాంత్, జావేద్, సీనియర్ అసిస్టెంట్ ఎండి.మతిన్, ఆర్ఐలు టి.రామకృష్ణ, సత్యనారాయణ, ఒన్ టౌన్ ఏఎస్ఐ భిక్షం సిబ్బంది పాల్గొన్నారు.

## వాలీబాల్ ఉచిత శిక్షణ శిభిరం: విద్యార్థులకు టీషర్ట్స్, పౌష్టికాహార అందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్






**మిర్యాలగూడ నవభూమి, మే 18:-** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో బిఎల్ఆర్ బ్రదర్స్ సారథ్యంలో ఎన్వీఆర్ యూత్ చే నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ఉచిత వాలీబాల్ కోచింగ్ పొందుతున్న క్రీడాకారులకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ టీ షర్ట్స్ ఆదివారం అందజేశారు. కోచింగ్‌లో పాల్గొన్న పిల్లలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ ఇలాంటి ఉచిత క్యాంపుల ద్వారా ముందుకు వస్తున్న ఎన్వీఆర్ యూత్ సభ్యులకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. పిల్లలు క్రీడల్లో పాల్గొనడం వలన పిల్లల్లో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులు క్రీడల్లో ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, ఎల్.రవినాయక్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.లక్ష్మణ్, పిడి కె.వెంకటేశ్వర్లు యాదవ్, మోహన్ రెడ్డి, నాయకులు మెడ మహేంద్ర రెడ్డి, గార్లపాటి శేఖర్ రెడ్డి, బూడిద సైదులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## శైన్ ప్లే స్కూల్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**జనగామ నవభూమి ప్రతినిది మే 18 :**హన్మకొండ ఎక్సైజ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శైన్ ప్లే స్కూల్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,చిన్నారులకు ఆట పాటల ద్వారా విద్యా బుద్ధులు నేర్పించే ఈ ప్లేస్కూల్ అనతి కాలంలోనే వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.హన్మకొండ లాంటి నగరంలో సృజనాత్మకత జోడించిన పాఠశాలలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గల బోధ. నిబద్ధత గల అధ్యాపక బృందంతో కూడిన స్కూల్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం స్కూల్ నిర్వా హకులను వరంగల్ ఎంపీ డాక్టర్, కడియం కావ్య అభినందించారు.



## ఇండస్ట్రియల్ వాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

◆ సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు




**మిర్యాలగూడ నవభూమి మే 18:-** మిర్యాలగూడ మండలం ఇండస్ట్రియల్ ఏరియాలో కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం వెంకటాద్రిపాలెం జంకుతండ తండా ఇండస్ట్రియల్ ఏరియా సిపిఐ గ్రామ శాఖ మహాసభ అంజనపల్లి రామలింగం అధ్యక్షతన జరిగిన మహాసభలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంకటాద్రిపాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమైనరన్నారు ఇండస్ట్రియల్ వాసులు ప్రతిరోజు పట్టణాలకు పోయి కూలి పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారనీ రెండు నెలల నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ ఒక్కొక్క ఇంటికి 500 నుండి వెయ్యి రూపాయలు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రతిరోజు మిషన్ భగీరథ ద్వారా ఒకటి రెండు బిందెలు వస్తున్నాయి తప్ప ఎక్కువ నీళ్లు రావట్లేదన్నారు. రెక్క ఆడితేనే డొక్కాడే పరిస్థితుల్లో ఉన్న ఇండస్ట్రియల్ వాసులు వందలు వేల రూపాయలు వెచ్చించి నీళ్ళు కొనాలంటే చేసిన కష్టం నీళ్లు కొనడానికే సరిపోతుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామపంచాయతీ యుద్ధ ప్రాతిపదికపైన ట్యాంకర్ల ద్వారా ఇండస్ట్రియల్ వాసులకు నీళ్లు సప్లై చేయాలని, సీసీ రోడ్ల ఇరువైపులా మట్టి పోయలేదు దాని వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు అదేవిధంగా డ్రైనేజ్ వ్యవస్థ లేక వర్షము వచ్చినప్పుడు ఆ నీళ్లు ఎటు పోవాలని తెలియని పరిస్థితి ఉందన్నారు. వెంటనే డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. సిపిఐ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటూ ఇక్కడున్న సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గుడిసేవాసుల సమస్యలు వెంటనే తీర్చాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటం చేస్తామని వారన్నారు. మహాసభలో మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు దాసర్ల దుర్గమ్మ, రాంపంగు బిక్షం, స్వామి, మహిళా సమాఖ్య నాయకులు కోటమ్మ, లీలమ్మ సైదమ్మ, వెంకటయ్య, విజయ్, లక్ష్మమ్మ, మస్తాన్, వంతుకుడి సంధ్య, షేక్ రజియా బేగం, సంపంగి పద్మ, రాశుల తులసి, నాగు, తరికాసిం, చింటూ, ఆలేటి బిక్షమమ్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సమయపాలన పాటించని,

## విధుల్లో లేని వైద్యులు సిబ్బందిపై కఠిన చర్యలు

◆ ఎమ్మెల్యే బిఎల్ఆర్ హెచ్చరిక





**మిర్యాలగూడ నవభూమి, మే 18:-** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధుల్లో ఉండని, సమయపాలన పాటించని వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ హెచ్చరించారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో నియోజకవర్గం లోని కార్మికులు, పేదలు, పరిసర ప్రాంత ప్రజలు అధికంగా ఏదో ఒక సమస్యతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తుంటారని నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలందిచాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు.వైద్యులు ఎవరైనా సమయపాలన పాటించకపోయినాడ్యూటీ సమయంలో హాస్పిటల్ లో లేకపోయిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. పారిశుధ్య పనుల విషయంలో నిత్యం శుభ్రం చేస్తూ హాస్పిటల్ కి వచ్చే ప్రజలకు ఇబ్బందులు రాకుండా చేయాలన్నారు.నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అత్యధికంగా ప్రజలు వస్తుండటం ప్రతీ నెల కొన్ని వందల ప్రసవాలు, సర్జరీలు జరుతున్నాయంటే సామాన్య విషయం కాదని ఈ విషయంలో వైద్యులను అభినందిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతతో పేద ప్రజలకు తమ వైద్య సేవలను అందిస్తూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యం అంటే ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా ఉందనే విధంగా ఉండాలన్నారు.అనంతరం హాస్పిటల్ అంతా సందర్శించి రోగులు, ప్రజలతో కలసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని హాస్పిటల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సమరథ్ శ్రీనివాస్, అధికారులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## కేంద్రానికి వచ్చే ప్రతి గింజకు మద్దతు ధరతో

## కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం


◆ కొనుగోలులో రికార్డ్ స్థాయిలో చిటకోడూరు కేంద్రం ◆ గత సీజన్లో కమిషనర్ సూచనలతో ఈసారి సమస్యలకు చెక్

◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిది మే 18 :**ఆరుగాలం శ్రమించి కష్టపడి సాగు చేసే రైతులకు అండగా ఉంటూ పండించిన ధాన్యంకు మద్దతు ధరతో కేంద్రాలకి వచ్చే ప్రతీ గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ఆదివారం తెలిపారు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలకు గాను.ఐకేపీ, పిఏసిఎస్ కలిపి మొత్తం 258 కొనుగోలు కేంద్రాలని ఏర్పాటుతో సజావుగా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు జిల్లాలోని అన్ని కేంద్రాలలో కంటే స్థానిక మార్కెట్ యార్డ్లో ఏర్పాటు చేసిన చీటకోడూరు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ఈసారి ఈసీజన్లో రికార్డ్ సృష్టించిందన్నారు.గత సంవత్సరం రబీ సీజన్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ జిల్లాలోనిపెంబర్తి, నెల్లుట్ల, మార్కెట్ యార్డ్లో ఏర్పాటు చేసిన చీటకోడూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలనుఆదివారం సందర్శించారన్నారు..అక్కడ ఉత్పన్నమైన సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారన్నారు.ఆసమస్యలు మళ్ళీ ఎదురుకాకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను, చేపట్టాలిసిన చర్యలను అధికారులకు కమిషనర్ వివరించారన్నారు.కమిషనర్ ఇచ్చిన సూచనలు, సలహాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి సీజన్లో కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో సాఫీగా సాగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు చీటకోడూరు కొనుగోలు కేంద్రానికి రబి సీజన్ 2023 -2024 సంవత్సరంలో 177 మంది రైతుల నుండి 11104 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా, ఖరీఫ్ 2024-25సంవత్సరంలో192మంది రైతుల నుండి 12990క్వింటాళ్లను, అలాగే రబి 2024-25 సంవత్సరంలో 497మంది రైతుల నుండి ఇప్పటి వరకు 38104 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడం వల్ల జిల్లాలో అత్యఆధిక%శీ%గా ధాన్యం కొనుగోలు చేసినకేంద్రంగా రికార్డుసృష్టించిందన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా రైతులు పండించిన ప్రతీ గింజ ను కోనేంత వరకు అధికారులు పర్యవేక్షణచేస్తూసాఫీగా కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉంటు రైతులకు అండగా ఉండాలని జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ సూచించారు.ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఛలో ఖమ్మం కరపత్రాల ఆవిష్కరణ




**మిర్యాలగూడ నవభూమి 18:-** గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలని చలో ఖమ్మం కరపత్రాలను మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డ సంఘ సమావేశంలో నంగారాభేరి %-% లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 6న ఖమ్మం ఐఎంఏ హాలులో జరిగే సభను విజయవంతం చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి,గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి,ఎస్టీల 10 శాతం రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి,ఎస్టీల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5 నుండి 10 శాతానికి పెంచాలి,శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్ఛిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవుదినంగా ప్రకటించాలి, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు, లావణి భూములకు పట్టాలు ఇవ్వాలి, ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ జిఓఎంఎస్ నంబర్.18, తేది:16.7.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం శాతం రిజర్వేషన్ అమలు చేయాలి,మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి, నూతన ఎస్టీ తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి,ఎస్టీల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ఇవ్వాలి,ఎస్టీలకై ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి,ఎస్టీలకు కేటాయించిన పెండింగ్ ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి,నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలి, నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సైదానాయక్. రాష్ట్ర నాయకులు పాండునాయక్ కృష్ణానాయక్, శిరసాల శ్రీనివాస్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరధినాయక్.

## గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడుగా గడ్డం పరమేష్ గౌడ్




**మంగపేట, మే 18(నవ భూమి ):**మండలంలోని బుచ్చంపేట గ్రామంలో ఆదివారం గౌడ సంఘం సభ్యుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో గౌడ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా గడ్డం పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడుగా మండల వెంకన్న గౌడ్, కార్యదర్శిగా బంటు రాములు గౌడ్, కోశాధికారిగా పిట్టల సాంబయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా మండల ఉప్పలయ్య గౌడ్, సలహదారులుగా గడ్డం మల్లయ్య గౌడ్, ముత్యం నారాయణ గౌడ్, గడ్డం శ్రీహరి గౌడ్, బండపల్లి యాకయ్య గౌడ్, బండపల్లి అంజయ్య గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జిగా పిట్టల బాలక్రిష్ణ గోది, కార్యవర్గ సభ్యులుగా నక్క శ్రీనివాస్ గౌడ్, పిట్టల సత్యం గౌడ్, దీకొండ నవీన్ గౌడ్, పొన్నెబోయిన నాగేష్ గౌడ్, ముత్యం కృష్ణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి




**మంగపేట, మే 18(నవభూమి):** విద్యుత్ ఘాతంతో పాడి గేద మృతి చెందిన సంఘటన మండలంలోని కత్తిగూడెం గ్రామంలో చోటుచేసు కుంది. బాధితుడు శానపురి లాలయ్య తెలిపిన వివరాల మేరకు తన కుటుంబానికి జీవనోపాధిగా ఉన్న పాడి గేదెను మేత కోసం శు క్రవారం ఉదయం వదలగా సాయంత్రం అయిన ఇంటికి రాలేదని శనివారం వెతుకుతుండగా కత్తిగూడెం గ్రామంలోని పంటపొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కి తగిలి మృతి చెందినట్లు తెలిపారు. తన కుటుంబానికి జీవనోపాధిగా ఉన్న పాడిగేద మృతితో సుమారు 50 వేల రూపాయల నష్టం జరిగినట్లు వెల్లడించాడు. ఈ విషయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధిత పాడి రైతు కోరారు.

## మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి మృతి బాధాకరం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,మే 18,నవభూమిన్యూస్ కల్వకుర్తి:-**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎంగంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కల్వకుర్తి మాజీ ఎంపీపీ భర్త కంకాల శ్రీనివాస్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మృతి ఎంతో బాధాకరమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం సాయంత్రం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గుండెపోటుతో హైదరాబాదులో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి ఆదివారం రోజు గ్రామానికి ఎ%శీ%గంపల్లి వెళ్లి శ్రీనివాస్ రెడ్డి భౌతికకాయంపై పుష్పగుచ్ఛ ఉంచి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి





**కల్వకుర్తి,మే 18,నవభూమిన్యూస్ కల్వకుర్తి:-** రూ. 2,00,000/- (రెండు లక్షల)తో దేవాలయ అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం అందించడం జరిగింది. కల్వకుర్తి మున్సిపాలిటీ భగత్ సింగ్ తండాలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో మేరామాయాడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరైన సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ,అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి,అమ్మవారి ఆశీస్సులతో తాండవాసులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ సందర్భంగాదేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..మేరమ్మయాడి దేవాలయానికి రూ.2,00,000/- (రెండు లక్షలతో) దేవాలయ అభివృద్ధిలో భాగంగా పెయింటింగ్ పనులు పూర్తిచేసేందుకు సహకారం అందించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోగుడి చైర్మన్ రాజునాయక్,కమిటీ సభ్యులు బోడు నాయక్,భీమ్లా నాయక్,బాలు నాయక్,హర్యానాయక్,దేవేందర్, రాజేందర్,మొగలు నాయక్,గౌరీ, నరేందర్,లచ్చు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం

**భైంసా-నవభూమి:** రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని, ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరిట కోత విధించవద్దని, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకులు డిమాండ్ చేస్తూ శుక్రవారం కుంటాల మండలానికి వచ్చిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కను అడ్డుకోవడానికి యత్నించారు. వారిని పోలీసులు అరెస్టు చేసి నర్సాపూర్ (జీ) పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తాలు, తప్ప పేరిట క్వింటాలుకు 5 కిలోలు కోత విధించడం అన్యాయమని, రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధు బందైపోయిందన్నారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకూ ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంటాల మండల నాయకులు దత్తాద్రి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి దశరథ్, రజినీకాంత్, శ్రీనివాస్, పోశెట్టి, రమేశ్, లక్ష్మణ్, మహేశ్, రావుల పోశెట్టి, రవి, రావుల వనిత, హస్దే సజన్,ఉన్నారు.

## మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి,మే 18,నవభూమిన్యూస్ కల్వకుర్తి:-**కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్ రెడ్డి శనివారం గుండెపోటుతో హఠాత్ మరణం చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల వెంకటేష్ యంగంపల్లి గ్రామానికి వెళ్లి శ్రీనివాస్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌పై నిషేధాన్ని పక్కగా అమలు చేయాలి..



**కల్వకుర్తి,మే 18,నవభూమిన్యూస్ కల్వకుర్తి:-** పర్యావరణానికి హాని చేసే పాలిథిన్ కవర్లను నిషేధించినా..అవి కల్వకుర్తి "పట్టణం"లో అడుగడుగునా..కనిపి స్తూనే ఉన్నాయి. అరిక ట్టాల్సిన మున్సిపాలిటీ అధికారులు "చోద్యం" చూస్తు ఉన్నారు.నిషేధాన్ని వ్యాపారు లెవరూ పట్టించుకోకపోవడం ప్రమాదకరంగా పరిణమించింది.అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి,నిబంధనలు ఉల్లంఘిస్తున్నవారిపై నామమాత్రపు అపరాధ రుసుములు విధించి సరిపెడుతున్నారు.ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నవారిపై అధికారులు "తక్షణమే" చర్యలు తీసుకోవాలి.అవి అంత త్వరగా భూమిలో కలవవు.భూసారాన్ని దెబ్బ తీస్తాయి.వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా అడ్డుపడతాయి.పలురకాల పాలిథిన్ కవర్లు,ప్లాస్టిక్ సీసాలు,వాటిలోని రసాయనాలు పంటకాల్వల్లో,నాలాల్లో పేరుకుపోయి నీటివనరులను కలుషితం చేస్తున్నాయి.ప్రజారోగ్యానికి కంటగింపుగామారుతున్నాయి.ఎన్నో అనర్థాలకు కారణమవుతున్న ప్లాస్టిక్ కవర్లపై నిషేధం పూర్తిస్థాయిలో అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజాసేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**మంగపేట, మే 18(నవభూమి ):**ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన మంగపేట మండల రిపోర్టర్ బోడ ప్రవీణ్ తండ్రి బోడ ఎర్ర సమ్మయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆ విషయం తెలుసుకున్న ప్రజా సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం,25కేజీల బియ్యం అందజేసిన వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్గడి అర్జున్,బీస సాంబయ్య, కూకట్ల శ్రీనివాస్, సాధనపల్లి రవి, బొడ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాయిని టీ 10 క్రికెట్ లీగ్ ప్రారంభం

**బ్యాట్ పట్టిన వరంగల్ఎంపీ, బౌలింగ్ వేసిన సీఎం సలహాదారులు**

**సరదాగా క్రికెట్ ఆడి సందడి చెసిన ఎంపీ డా.కడియం కావ్య**

**జనగామ నవభూమి ప్రతినిధి మే 18 :**హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్లో విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాయిని టీ-10 క్రికెట్లీగ్ టోర్నమెంట్ను సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్యలు ముఖ్య అతిదులుగా పాల్గొని ఆదివారం ప్రారంభిం చారు.ఈసందర్భంగా వరంగల్ ఎంపీ క్రికెట్ మ్యాచ్ను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుని కాసేపు సరదాగా అటను ఆడుతూ అందరినీ ఉత్సాహ పరిచారు.ఈకార్యక్రమంలో హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్న పేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు,,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్,మేయర్ గుండు సుధారాణి,ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి,జిల్లాకాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టులతో వెంటనే శాంతి చర్చలు జరపాలి

◆ కగార్ ఆపరేషన్ తక్షణం విరమించాలి ◆ ఈనెల 18 నుంచి 24 తేదీ వరకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు

◆ ట్రంప్ ప్రభుత్వానికి మోకరిల్ల వద్దు◆ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్

**టేకులపల్లి మే 18 నవభూమి ప్రతినిధి :** ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు ప్రారంభించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర, రాష్ట్ర కమిటీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె.వి. చలపతిరావు, సాధినేని వెంకటేశ్వరరావు, కె గోవర్ధన్ లు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత్, పాక్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం కొనసాగిన కాలంలో, కర్రీ గుట్టల నుండి కేంద్రం సాయుధ బలగాలను వెనక్కి పిలిపించుకున్నదని, ఇక ఈ ప్రాంతంలో అప్పటివరకు కొనసాగిన భీతావహ పరిస్థితి సమసిపోయి, ప్రశాంత వాతావరణం నెలకొంటుందని ప్రజలు భావించారు. కానీ కేంద్ర బలగాలు వైదొలిగినా కూడా అక్కడ అదే రకమైన పరిస్థితులు, ప్రధానంగా ఆదివాసులపై ఎనలేని నిర్బంధం అణిచివేత యధావిధిగానే కొనసాగుతున్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి తోడు సాక్షాత్తు దేశ పాలకులు, పోలీసు ఉన్నతాధికారులు ఆపరేషన్ కొనసాగి తీరుతుందని మావోయిస్టు పార్టీతో చర్చలు లేనే లేవనే ప్రకటనలకు తెగబడుతున్నారు. ఇది దేశ ఆదివాసి సమూహాల పట్ల పాలకులు అవలంబిస్తున్న, అనుమతించరాని క్రూర ఫాసిస్టు వైఖరిని తెలియజేస్తున్నదని వారు దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న ఆపరేషన్ కగార్ లో ఇప్పటికే దాదాపు 500 మంది వరకు ఆదివాసీలు, మావోయిస్టులు హతమైపోయారు. వందలు, వేలాది సాయుధ దళాల పద ఘట్టనలు నేడు కర్రెగుట్టలు మొదలుకొని మొత్తం దండకారణ్యంలో అనునిత్యం హత్యాకాండకు కారణం అవుతున్నాయని వారు పేర్కొన్నారు. ఇటీవలనే పోలీసులు జరిపిన కాల్పుల్లో డాక్టర్ రవి ప్రాణాలు కోల్పోయాడు. నెలరోజుల వ్యవధిలో దాదాపు 30 మంది మావోయిస్టులు హత్యకు గురైనట్లు పోలీసు వర్గాలే వెల్లడిస్తున్నాయి. కేంద్ర బలగాలు కర్రెగుట్టల ప్రాంతం నుండి వెనక్కి తరలిపోతున్నట్లుగా ప్రకటించినప్పటికీ ఆదివాసీలు, మావోయిస్టుల హత్యలు మాత్రం నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హత్యలను ఆపవలసిన అవసరం ఎంతగానో ఉందని తమ పార్టీ భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ఆరు నెలల పాటు కాల్పుల విరమణ ప్రకటించి, తాము బేషరతు చర్చలకు సిద్ధం అంటూ ముందుకు వచ్చిన సందర్భంలోనూ కేంద్రం నిరాకరిస్తున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా కేంద్ర ప్రభుత్వం వైఖరి ఇదే అన్నట్లుగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, పోలీస్ ఉన్నతాధికారులు నిరంకుశంగా ఉంటూ, మావోయిస్టులను అణచివేస్తామని మళ్లీ మళ్లీ ప్రకటించడం అప్రజాస్వామిక విధానమే కాకుండా పూర్తిస్థాయి ఫాసిస్టు నియంతృత్వ చర్యగా తమ పార్టీ దృఢంగా భావిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. ఆ మేరకు కేంద్రం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, కర్రెగుట్టలు తదితర దండకారణ్య ప్రాంతాల నుండి సాయుధ బలగాలను, క్యాంపులను తరలించాలని తమ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు వారు ప్రకటించారు. పెహల్గాం హత్యలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, యుద్ధం వద్దని, ట్రంప్ ప్రభుత్వానికి మోకరిల్ల వద్దని, ఆపరేషన్ సింధూర్ లో దాగి ఉన్న అన్ని కోణాలను బహిర్గతం చేయాలని, ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని తమ పార్టీ కేంద్ర కమిటీ పిలుపు ఇచ్చిందని వారు తెలిపారు. ఈ పిలుపును అనుసరించి తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# సాహితీవేత్తలకు చక్కని వేదిక అక్షరి సమూహం



**అశ్వారావుపేట మే 18 నవభూమి ప్రతినిధి :**ప్రపంచం చేతిలో చరవాణి ఇమిడిపోయింది. ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలోసమాచార పారదర్శకత, పౌరసేవల పంపిణీకి చరవాణి ద్వారా వాట్సాప్ కీలక సాధనమయింది. అన్ని దేశాలలో ప్రభుత్వాలు సైతం సమాచార సౌకర్యార్థం సామాజిక మాధ్యమం పైననే అధారపడుతున్నాయి. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు సమర్ధవంతంగా చేరువ కావడానికి సమాచార మార్పిడికి వాట్సాప్ ను వేదికగా చేసుకుంటున్నాయి. మన దేశంలో కూడా టెలికాం సేవలు విస్తృతస్థాయిలో అందబాటులో ఉండడంతో ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ ప్రభుత్వాలు ప్రజలమధ్యన సమాచార అగాధాన్ని పూడ్చేందుకు వాట్సాప్ ఎంతో ఉపకరిస్తోంది. అన్ని రంగాలలో వాట్సాప్ ను తేలికగా వినియోగిస్తున్నారు. అంతే వేగంగా సాహిత్య రంగంలో కూడా వాట్సాప్ ను వినియోగిస్తున్నారు. అనేక సంస్థలు వాట్సాప్ సమూహాలను ఏర్పాటు చేసి సమాచారాన్ని క్షణాల్లో చేరవేస్తున్నారు. కొన్ని సంస్థలు కఠిన నియమాలను ఏర్పాటు చేసి చాలా అద్భుతంగా సేవలు అందిస్తున్నాయి. వీటిలో అత్యున్నత సాహితీ సేవలను అందించే అక్షరి వాట్సాప్ సమూహం సాహితీవేత్తలకు విలువైన సమూహంగా సేవలను అందిస్తుంది. వాజేడు కేంద్రంగా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు తెలుగు భాషా సేవకుడు డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో 21 జులై 2021 తేదీన ఈ అక్షరి సమూహం ( సంపూర్ణ తెలుగు సాహితీ వేదిక) ఏర్పడింది. ప్రస్తుతం 644 మంది సభ్యులతో విరాజిల్లుతుంది. అక్షరిలో ప్రతిరోజు వివిధ అంశాలు సాహితీవేత్తలకు అందిస్తుంది. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు పంచాంగం పోస్టు చేయబడుతుంది. వెనువెంటనే నేటి మంచి మాట అంటూ చక్రవర్తి ఆటవెలది పద్యంతో వీనుల విందు చేస్తారు. ప్రతిరోజు.. ఆనాటి సాహితీవేత్త జయంతి లేదా వర్ధంతి సమాచారం సాహితీ సుప్రభాతం ఉంటుంది. రోజువారి ప్రత్యేక సాహితీ వ్యాసాలు పోస్టు చేయబడతాయి. సహృదయతను పంచే సునంద సుభాషితం అందించబడుతుంది. ప్రతి ఆదివారం..అక్షరి సమూహ రచయితల పరిచయ వేదిక పరిచయ పత్రం ఉంటుంది. దీనిద్వారా రచయితల గురించి తెలుసుకోవచ్చును. ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత.. ఆపాత మధురమైన ఆకాశవాణి నాటకం. ప్రసారం చేయబడుతుంది. ప్రతి సోమవారం పొద్దున 8 గంటల తర్వాత మళ్లీ విందాం శీర్షికన... సాహితీ పరమైన ప్రసంగాలు, రూపకాలు ఉంటాయి. ప్రతి మంగళవారం కవనమందారం లబ్ద ప్రతిష్టలైన కవుల కవితల సమాహారం. ప్రతి బుధవారం పుస్తక గవాక్షం పుస్తకాల పరిచయ వేదిక. ప్రతి గురువారం కాళోజీ కవనం ప్రజా కవి కాళోజి కవితలవిశ్లేషణ, ఆయన అనుచరుడు నాగిళ్ళ రామశాస్త్రి నిర్వహణలో అందించబడతాయి. ప్రతి శనివారం అక్షరి శోధన తెలుగు సాహితీ విశేషాలతో కూర్చిన ప్రశ్నావళి, ఐదు ప్రశ్నలకు 24 గంటల వ్యవధిలో సరైన సమాధానాలు పంపిన వారిని విజేతలుగా ప్రకటిస్తూ విలువైన పుస్తకాలు పి. డి. యఫ్ రి కానుకలుగా అందించబడుతున్నాయి. వీటితోపాటు ఆయా సందర్భాలను బట్టి.. విలువైన సాహితీ సమాచారాలు, వార్తలు, పోటీలు, ఫలితాలు...పక్ష, మాస పత్రికల పిడిఎఫ్ లు సమూహసభ్యులకు అందించబడతాయి. శతశాతం సాహితీ సమాచారయుతంగా.. సాగే ఈ సమూహం నేటి ఆధునిక వాట్సప్ సమూహాలన్నిటికీ ఆదర్శంగా నిలుస్తుంది..

# బిజెపి పార్టీ బూటకపు మాటలు మానుకోవాలి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్**



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 18 :**భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటికీ 60% దాన్యం కొనుగోలు పూర్తయినయని కానీ బిజెపి పార్టీ నాయకులకు ఇవేమీ పట్టనట్టు ధాన్యం కొనుగోలు మందగించి ఆయని చెప్పడం సరికాదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ అన్నారు.ఆదివారం పురపాలక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే రైతులకు అన్ని రకాల పథకాలను అందిస్తూ ముందుకు వెళ్తుందని ఆయన అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది అని ఆయన తెలిపారు. కాగా గతంలో ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత నెల రోజులైనా డబ్బులు రాని పరిస్థితిలో నేడు కేవలం కాంటాక్ట్ చేసిన రెండో రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన తెలిపారు. గతంలో ధాన్యం కొనుగోలు కోసం రైతులు ఎన్నోసార్లు రోడ్డులకు ఎక్కిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిందని కానీ నేడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పూర్తిస్థాయి కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధం చేసిందని ఆయన తెలిపారు. గతంలో టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించలేదని కానీ నేడు రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మందిని అదనంగా రేషన్ కార్డులో జతపరచడంతో పాటు నూతనంగా రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధం చేసిందని ఆయన తెలిపారు. కానీ టిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం నిర్వహించడం సరికాదని ఆయన తెలిపారు. నేడు మండల వ్యాప్తంగా హెచ్ఎండి నిధులు తొమ్మిదికోట్ల రూపాయలతో సిసి రోడ్, అండర్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి చేయంగా ఎమ్మెల్యే ముందుకెళ్తున్నారని ఇచ్చిన వాగ్దానాల మేరకు ప్రభుత్వ పథకాలను అమలు చేసి ప్రజాపాలన అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కమిటీ నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అంబరీష్ రెడ్డి,పడమటి భూపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, మాజీ ఉప సర్పంచ్ బోదాసు శ్రీను,, పట్టణ నాయకుల కుక్క కుమార్, పెద్దల శ్రీనివాస్, వాళ్ళందాస్ నవీన్,మల్లేష్, సతీష్ ,తదితరులు ఉన్నారు.

# కొనుగోళ్లలో నిర్లక్ష్యం తగదు



**వలిగొండ-నవభూమి :**వలిగొండ మండలంలోని వెల్వర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో అధికారులు, సంబంధింత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఈ మేరకు మండలకేంద్రంలో ప్రధాన రహదారి పై రైతులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు, హమాలీల నిర్లక్ష్యం, లారీల కొరతతో తాము నష్టపోతున్నామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే తేమ శాతం ఉన్నా, సకాలంలో కొనుగోలు చేయడంలేదన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. కార్యక్రమంలో రైతులు చంద్రయ్య, శ్రీను, బాలశౌరి, రోమన్, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడవద్దని సివిల్ సప్లయ్ అధికారి రోజా తెలిపారు. శనివారం మండలంలోని వెల్వర్తి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. లారీల కొరతతో కొంత ఆలస్యం జరుగుతుందన్నారు. ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పుకోవాలన్నారు. ?ధాన్యం కోనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు బాలమణి, నాగేష్, సునీల్‌రెడ్డి, ఏఈవో సాయి తదితరులు పాల్గొన్నారు.

## సాహితీరంగంలో కీర్తిరత్న అవార్డు అందుకున్న వెలిదే ప్రసాద శర్మ




**ములుగు, మే 18(నవభూమి):**ఐటీడీఏ ఏటూర్ నాగారం పరిధిలోని వివిధ గిరిజన ఆశ్రమ పాఠశాలలో తెలుగు పండితుగా పనిచేసి ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా గూడూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వెలిదే ప్రసాద శర్మకు అరుదైన కీర్తిరత్న అవార్డును అందుకున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని లబ్ధప్రతిష్టులను ఎంపిక చేసి ఆదివారం పెద్దపెల్లి జిల్లా మంథినిలో సాహితీరంగంలో 20 మందికి కీర్తి రత్న అవార్డులు అందించగా అందులో వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రసాద శర్మకు కీర్తిరత్న బిరుదుతో పాటు శాలువా షీల్డు బంగారు పూతగగల కంకణం తొడిగి ఘణంగ సన్మానించారు. ప్రసాద శర్మ ముప్పైవేల పద్యాలు రచించడం, గిరిజన ప్రాంతాలలో కోయ, లంబాడ గిరిజన బాలబాలికలతో 6 సార్లు అష్టావధానం చేయించడం, పిల్లలచే కవితలు, కథలు రాయించి పుస్తక సంకలనం ఉచితంగా పంచటం చేశారు.వందమంది కవులను తయారుచేయటం వంటి సాహితీ సేవలను గుర్తించి ఈ అవార్డును అందించారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: మహబూబాబాద్ జిల్లా కలెక్టర్



**మహబూబాబాద్ టౌన్ మే 19, నవభూమి ప్రతినిధి:** జిల్లాలో ధాన్యం కొనుగోలు, రవాణా, ఇతర సంబంధిత కార్యక్రమాలలో జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉండటంతో, నేడు (సోమవారం)నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. అధికారులందరూ విధుల్లో తలమునకలుగా ఉండటం వల్ల వారు ప్రజావాణికి అందుబాటులో ఉండలేరు. అందువల్ల సోమవారం కలెక్టరేట్‌కి వినతులతో వచ్చే ప్రజలు రావద్దని, ఈ విషయం గమనించగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేటి ప్రజావాణి తాత్కాలిక రద్దు

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**కాటారం,మే 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా యంత్రాంగం కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాల విధుల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున మే 19వ తేదీ సోమవారం రోజున జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలియజేసాడు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టర్ కార్యాలయానికి రావొద్దని సూచించారు.

## సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటిన మానేటి హర్షవర్ధన్



**మహాముత్తారం మే18 నవభూమి:** మహాముత్తారం మండలంలోని స్తంభంపల్లి(పీకే) గ్రామానికి చెందిన మానేటి రాజు కుమారుడు మానేటి హర్షవర్ధన్ రాష్ట్రస్థాయిలో గురుకుల ఫలితాల్లో 205 ర్యాంకు సాధించి సత్తా చాటిన విషయం అందరికీ తెలిసిందే, అయితే ఆదివారం రోజు గురుకుల సైనిక పాఠశాల ఫలితాలు వెలువడగా అందులోనూ హర్షవర్ధన్ 38వ ర్యాంకు సాధించి సత్తా చాటినట్లు వారి నాన్న తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన హర్షవర్ధన్ రుక్మాపూర్ సైనిక పాఠశాలలో అత్యంత ప్రతిభ కనబరిచి సీటు సాధించటం గర్వంగా ఉందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. మట్టిలో మాణిక్యమైన హర్షవర్ధన్ ను గ్రామస్తులు మరియు మానేటి రాజు మిత్రులు అజ్మీర జైపాల్ నాయక్, గోక నరేష్ తదితరులు అభినందించారు.

## పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ టౌన్ మే 18 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రా శనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రాంరెడ్డి, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు, దేవస్థాన సిబ్బంది, పర్యవేక్షించారు.

నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ సోమవారం 19,మే 2025

# ఎకరాకు రూ.40లక్షలు ఇవ్వాలి



**తుర్కపల్లి-నవభూమి:** రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరికీ ఎకరాకు రూ.40లక్షల చొప్పున ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణపై శనివారం తహసీల్దార్ కార్యాలయంలో భువనగిరి ఆర్డీవో కే.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. గంధమల్లలో 1.41 టీఎంసీల సామర్థ్యంతో ప్రభుత్వం రిజర్వాయర్‌ను నిర్మిస్తుందన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం 2500 రైతుల నుంచి ఎకరాలు 998.38 గుంటల భూమిని సేకరిస్తుందని అధికారులు తెలిపారు. ఈ సమావేశానికి గ్రామంనుంచి సుమారు 50మంది రైతులు హాజరయ్యారు. గ్రామానికి నష్టం జరగకుండా చూడాలని అధికారులను కోరారు. తాము ఎన్నో ఏళ్లుగా ఈ భూమిని నమ్ముకొని బతుకుతున్నామని, ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణంకోసం తీసుకుంటే తామంతా ఉపాధి కోల్పోతున్నామన్నా రు. భూములు పోతే మళ్లీ కొనుగోలు చేసే పరిస్థితిలో లేమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, భూములు కోల్పోతున్న ప్రతీ రైతుకు ఎకరాకు రూ.40లక్షలు ఇవ్వాలని రైతులంతా ముక్త కంఠంతో సమావేశంలో తేల్చి చెప్పారు. ప్రభుత్వం మాత్రం ప్రస్తుత మార్కెట్ ధరకు మూడు రెట్లు ఇస్తుందని అధికారులు తెలిపారు. రైతుల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, తహసీల్దార్ డి.దేశ్యానాయక్, ఇరిగేషన్ ఏఈ రాంపతి, రైతులు పాల్గొన్నారు.

## నేడు సిందూర్ విజయోత్సవ తిరంగ ర్యాలీ

### బిజెపి జిల్లా కమిటీ సభ్యులు



**జనగామ నవభూమి ప్రతినిది మే 18 :**నేడు జరుగబోయే భారతీయ సిందూర్ విజయానికి సంగీభావంగాభారత సైన్యానికి మద్దతుగా జిల్లాలోని ప్రతీ ఒక్క భారతీయు లందరు కుల మత పార్టీలకు అతీతంగా సోమవారం సాయంత్రం 4:00గంటలకు జనగామ రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ చౌరస్తా వరకు సాగె తిరంగాయాత్ర ర్యాలీలో తప్పక పాల్గొనాలని జిల్లా బిజెపి ఆహ్వాన కమిటీ సభ్యులు ప్రతిఒక్కరిని ఆహ్వానించినట్లు తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ విచ్చేస్తున్నారని సకలజనులు సబ్బండవర్గాలు పార్టీలకు అతీతంగాహాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూజైహింద్ జైభారత్ అని నినాదాలు తెలిపారు.

## హిల్ కౌంటీ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి

### కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని జిల్లా అధికారులు



**జనగామ నవభూమి ప్రతినిది మే 18 :**లింగాలఘనపురం మండలం కళ్లెం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి శ్రీ సిద్ది వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ హిల్ కౌంటీ వెంచర్లో దాదాపు 16 ఎకరాల భూమిని డీటీసీపీ రెరాకు సంబదించిన ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్నాయని జిల్లా అధికారులకు బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ పిర్యాదు చేసినట్లు తెలిపారు అమాయక ప్రజలను మోసంచేస్తున్నవెంచర్ నిర్వాహకులు, ఏఅనుమతులు తీసుకోక పోవడ%శీ%తో ఇటు వినియోగదారులకు, అటు ప్రభుత్వానికి నష్టం జరుగుతుంధని తెలిపారు ఇట్టి విషయంపై అధికారులకు పలుమార్లు బిఎస్పీ నాయకులు పిర్యాదులు చేసినప్పటికీ కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇట్టి విషయాన్నీ ముందుగా డీటీసీపీవోకు జిల్లా పంచాయితీ అధికారికి ఏఅనుమతులు లేకుండాహిల్కౌంటీవెంచర్లో ప్లాట్ల అమ్మకాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు డీటీసీపీవో గ్రామ కార్యదర్శిని అడిగిన సందర్భంలో వారికి అన్ని అనుమతులు వచ్చాయని వారి స్థలంలో వారు అమ్మకాలు జరుపుకోవచ్చుని,రెరాఅనుమతితోఅవసరం లేదని చెప్పుతున్నారన్నారు.కానీ రేరా అనుమతి లేనిది అమ్మకాలు జరపడం వల్లన వినియోగదారులు నష్టపోయే అవకాశం ఉందని చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు.కాబట్టి రెరా అధికారులు తక్షణమే స్పందించి రెరా అనుమతి రాక ముందే ప్లాట్లు అమ్మకాలు జరుపుతున్న హిల్ కౌంటీ వెంచర్ పై ప్లాట్లు అమ్మకాలను నిలిపివేసి ,చట్టపరమైన చర్యలు తీసుకొవా లన్నారు.,ఈవెంచర్ పై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోనివారిపైవెంటనే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ను కోరుతున్నారు.

## ఫాదర్ వినయ్‌కి ఘన సన్మానం

### సేవలను ప్రశంసించిన కామేపల్లి ఆర్సియం చర్చి సంఘస్తులు



**కామేపల్లి,నవభూమి, మే 18 :** కామేపల్లి ఆర్.సి.యం చర్చి సంఘస్తులు ఫాదర్ గార వినయ్ ను ఆదివారం శాలు వా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మా నించారు.సింగరేణి విచారణ గురువులు, స్థానిక చర్చి ఫాదర్ వినయ్ ముదిగొండ మండలం బాణాపురంకు బదిలీ కావ డంతో సంఘస్తులు ఘనంగా సన్మానించా రు.రెండేళ్లు పాటు వారు అందించిన సేవ లను ప్రశంసించారు.ఫాదర్ వృత్తికే విన య్ వన్నెతెచ్చారని అన్నారు.సంఘ అభ్యు న్నతికి చర్చి అభివృద్ధికి ఎనలేని విధంగా సేవలు అందించారని అభినందించారు. సాంప్రదాయ బద్ధంగా వీడ్కోలు పలికారు. రెండేళ్లపాటు తనకు సహకరించిన సం ఘంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఫాద ర్ వినయ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తె లిపారు.తొలుత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.జీసస్ సందేశాన్ని ఫాదర్ వివరించారు.ఘనంగా నిర్వహించిన ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో పంతులు శీల పాక వీరభద్రం,సంఘస్తులు చిలుముల ఆనందరావు, శీలపాక శేషయ్య, మార్క పుడి రాంబాబు, బుట్టి ప్రభాకర్, చిలు ముల రమేష్, గోపి ఆర్యన్,మాధవి, సునీ త, చిలుముల ఉపేంద్రమ్మ, శీలపాక స త్యవతి, ప్రమీల,చిప్పలపల్లి నాగలక్ష్మి, స్వ రూప, కురపమ్మ, సైదమ్మ,దొడ్డిగర్ల ఆరో గ్యం, కురం రాంబాయమ్మ, చిలుముల భాగ్యమ్మ, రీనా, చిట్టి,మేదర లక్ష్మి, చిప్పలపల్లి సింగ్,చిప్పలపల్లి కీర్తి,కుమారి, షా హినా తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నివారించటం ప్రతి ఒక్కరి బాధ్యత - సీడీపీవో



**కారేపల్లి, నవభూమి,మే18 :** బాల్య వివాహాలు నివారించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయమాణి అన్నారు. ఆదివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజానికి ప్రతిబంధకాలని ఎన్నో అనర్థాలకు దారితీస్తాయని తెలిపారు. 18 ఏండ్లు నిండని బాలికలలో శరీరక, మానసిక పెరుగుదల, లైగింక పరిపక్వత సరిగా ఉండదన్నారు. బాల్య విహహాల నిరోధక చట్టం ప్రకారం గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యదర్శి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, తహసీల్ధార్, సీడీపీవో, ఆర్‌డీవో, కలెక్టర్ లకు బాల్య వివాహాలు నిరోధించే అధికారం ఉందన్నారు. బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే 1098 కి కాల్ చేసి సమాచారం ఇస్తే హెల్ప్ లైన్ సిబ్బంది, కార్యదర్శి, పోలీస్, ఐసీడీఎస్ ఆ ఇంటిని సందర్శించి విచారించటం జరుగుతుందన్నారు. కారేపల్లి మండల చింతలపాడులో మైనర్ బాలిక కు ఈనెల 21న వివాహం చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిసి అధికారులు వెళ్ళి బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందన్నారు. పెడచెవిన పెడితే చట్టప్రకారం వరుడుతో పాటు తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయన్నారు.

# వానాకాలం సాగుకు సన్నద్ధం



**యాదాద్రి-నవభూమి :**ఈసారి కొంత ముందస్తుగానే నైరుతి రుతుపవనాలు వస్తాయని వాతావరణ శాఖ ఇటీవల పేర్కొంది. అన్నట్టుగానే వాతావరణం చల్లబడడం, అక్కడక్కడ వానలు కురుస్తుండడంతో రైతులు సాగుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అదునులోగా విత్తనాలు వేసేందుకు దుక్కులు దున్నుకుంటున్నారు. గతంలో మాదిరే ఈ సారి కూడా పత్తి, వరి, పొద్దుతిరుగుడు సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నా రు. అయితే వానాకాలం పంటల సాగుకు వ్యవసాయ శాఖ ఇప్పటికే కార్యాచరణ ప్రణాళి క సిద్ధం చేసింది. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది.తొలకరి పలకరించగానే పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. వానాకా లం పంటలను ముందస్తుగానే సాగు చేసేందు కు రైతులు సన్నద్ధమవుతున్నారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈసారి రైతులు ముందస్తుగా ఏ పంటలను వేయాలన్న దానిపై ఒక నిర్ణయానికి వచ్చారు. రైతులంతా దుక్కులు దున్ని, పంటలు వేసేందుకు పొలాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సీజన్‌లో జిల్లాలో వానాకాలం పంటల సాగు 4.50లక్షల ఎకరాల సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. రైతులకు విత్తనాలు, ఎరువు లు అందుబాటులో ఉంచింది. గత సీజన్‌లో పత్తికి రెట్టింపు స్థాయిలో ధరలు పలికాయి. అయితే ఈసారి రైతులు వరితోపాటు వాణిజ్య పంటలపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. పత్తి, పొద్దుతిరుగుడుపువ్వు, తదితర ఆరుతడి పంటలను సాగుచేసేందుకు సన్నద్ధమవుతున్నారు. మే మొదటివారంలో జిల్లావ్యాప్తంగా అకాలవర్షం కురిసింది. ఈ వర్షాలకు నల్లరేగడి భూముల్లో అప్పటికే దుక్కులు దున్నకున్న రైతులు ముందస్తుగానే పత్తి విత్తనాలు నాటేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా రైతులు తమ పొలాల్లో దుక్కులు దున్నుకుని, పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. అదనులో సాగు చేస్తే సకాలంలో చేతికి రావడంతోపాటు సమృద్ధిగా దిగుబడి వస్తుందని రైతుల నమ్మకం. ఈసారి రుతుపవనాలు జూన్ మొదటివారంలోనే ప్రవేశించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవగానే మెట్ట పంటలను సాగు చేసేందుకు నడుం బిగించారు. వర్షాధారితంగా మెట్ట పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సమకూర్చుకుంటున్నారు. జిల్లాలో వర్షాధారంగా ప్రధానంగా సాగుచేసే పత్తి విత్తనాల కొనుగోలు పెద్దఎత్తున ప్రారంభమయ్యాయి. వానాకాలం పంటల సాగుకు వ్యవసాయాధికారులు ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికలు సిద్ధంచేశారు. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. నకిలీ విత్తనాలపై నిఘా వేస్తూ తనిఖీలు ముమ్మరం చేశారు.జిల్లాలో వానాకాలం పంటల సాగు 4.50లక్షల ఎకరాలుజిల్లాలో వానాకాలం పంటల సాగు లక్ష్యం 4.50లక్షల ఎకరాలుగా వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. వరి, పత్తి పంటలనే అధికంగా సాగుచేసే అవకాశం ఉంది. సాధారణంగా 2.60లక్షల వరకు వరిని సాగుచేస్తారు. అయితే ఈసారి పత్తి పంటను 2.95లక్షల ఎకరాల వరకు సాగుచేసే అవకాశం ఉందని అంచనా వేయగా..., 73,750 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉంచారు. జిల్లావ్యాప్తంగా 13,575 ఎకరాల్లో కూరగాయల తోటలు సాగు జరుగుతోంది. ఈసారి కూరగాయల సాగును 20వేల ఎకరాలకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పత్తి 1,15,000 ఎకరాల సాగు చేసేందుకు అంచనా వేయగా, ఇందుకోసం 2,30600 పత్తి విత్తనాల ప్యాకేట్లు సిద్ధంగా ఉంచారు. కందులు 6,800 ఎకరాలకు 240 క్వింటాళ్లు విత్తనాలు, జొన్న 600 ఎకరాలకు 124 క్వింటాళ్లు విత్తనాలు సిద్ధంచేశారు. ఇతర పంటలు 23,200 ఎకరాల వరకు అంచనా వేశారు. వీటిలో పెసర 600 ఎకరాల 48 క్వింటాళ్ల విత్తనాలు, ఉలువలు 100 ఎకరాలకు 15 క్వింటాళ్లు, మొక్కజొన్న 100 ఎకరాలకు ఎనిమిది క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంచేశారు. తొలకరి పలకరించగానే పత్తి, జొన్న, మొక్కజొన్న, కంది, పెసరు వంటి మెట్ట పంటలకు దుక్కులు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో బోర్లు, మూసీ పరివాహక ప్రాంతంలోనే వరి సాగవుతోంది. మిగతా వర్షాధారిత పంటల్లో పత్తి, కంది పంటలు మాత్రమే ప్రధానంగా సాగుచేస్తారు. అయితే గత సీజన్‌లో అధిక వర్షాల కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోయారు. అయితే ఈఏడాది అదనులో వర్షాలు కురిస్తే, చీడ పీడలు, ప్రకృతి వైపరీత్యాలు లేకుంటే లాభాలు వస్తాయనే ఆశలతో దుక్కులు దున్ని పంటలు సాగుకు సిద్ధం చేశారు.నకిలీ విత్తనాలు అరికట్టేందుకు చర్యలుజిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టడానికి జిల్లా అధికార యంత్రాంగం పటిష్ఠమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఇద్దరు వ్యవసాయ అధికారులు, మరో ఇద్దరు పోలీస్ అధికారులతో టాస్క్‌ఫోర్స్ టీం ఏర్పాటుచేశారు. ప్రతీ దుకాణంలో ఎరువులు, విత్తనాలు, వాటి నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. నకిలీ విత్తనాలను, గడువు మీరిన, నాణ్యత ప్రమాణాల మేరకు లేని విత్తనాలను విక్రయించిన పక్షంలో కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.వానాకాలం సాగుకు అంచనాలు రూపొందించాం : గోపాల్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వానాకాలంలో జిల్లా లో 4.50లక్షల ఎకరా ల్లో వివిధ రకాల పం టలు సాగవుతాయని అంచనాలు రూపొందిం చాం. ఈ మేరకు రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉం చాం. పంటల సాగుకోసం రైతు ముంగిట శాస్త్రవేత్త పేరుతో జిల్లాలోని రైతుల వద్దకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు వెళ్లి సూచనలు చేస్తున్నారు. శాస్త్రీ య పద్ధతిలో సాగు చేపట్టాలని రైతులకు సూచిస్తున్నాం. పంటలు సాగుపై రైతులకు పూర్తిగా అవగాహన కల్పిస్తున్నాం.

# మందకొడిగా ధాన్యం కొనుగోళ్లు



**తుర్కపల్లి-నవభూమి :**గోదాం వద్ద లారీలు ఏ రోజుకారోజు అన లోడ్ కావవడం లేదు. దీంతో కేంద్రాలకు లారీలు రాక కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మందగించింది. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలు ఎగుమతి కాకపోవడంతో కొనుగోలు ప్రక్రియ నిలిచిపోతోందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. తూకం వేసిన ధాన్యం ఎగుమతి కాకపోవడం వల్ల తరుగు వచ్చే అవకాశం ఉందని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. తుర్కపల్లి మండలంతో పాటు భువనగిరి, బొమ్మలరామారం మండలాల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మండలంలోని రామపురంలోని గోడౌనకు అధికారులు తరలిస్తున్నారు. ఈ గోదాం వద్ద సరిపోను హమాలీలు లేకపోవడంతో అనలోడ్ ప్రక్రియ జాప్యం జరుగుతోందని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఒక లారీ అనలోడ్ కావాలంటే మూడు రోజులు పడుతుందంటున్నారు. గోదాం వద్ద లారీలు అనలోడ్ చేయడానికి 30 మంది హమాలీలు పని చేస్తున్నారని, రోజుకు10 నుంచి 12లారీలు అనలోడ్ చేస్తారని లారీ డ్రైవర్లు పేర్కొంటున్నారు. లారీలు రాక పోవడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేయడం లేదని రైతులు అంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి 10నుంచి 15 రోజులు కావస్తోందని, ధాన్యాన్ని తూకం పెట్టేందుకు పడిగాపులు కాస్తున్నామని రైతులు చెబుతున్నారు. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.భయపెడుతున్న వాన మబ్బులు రోజూ మధ్యాహ్నం కాగానే మేఘాలు కమ్ముకుంటున్నాయి. వాన మబ్బులు బయపెడుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకాలు వేస్తే త్వరగా ధాన్యాన్ని విక్రయించి వెళ్లి పోవాలని రైతులు ఆరాటపడుతున్నారు. మండలంలో కురుస్తున్న అకాల వర్షాలతో ధాన్యం రాశులు తడిసి పోవడం, కొంత మేరకు నష్టాలు జరుగుతుండడం వంటి పరిణామాలతో ఈ ప్రాంత రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ధాన్యం తూకాలను ఆలస్యం చేస్తుండడంతో రైతుల్లో ఆందోళన, ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిస్తే మళ్లీ ఆరబెట్టాల్సిన వస్తుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేసున్నారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టడం, క్లీనింగ్ చేయడం వంటి పనులను పూర్తి చేసి, తూకం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.14 కేంద్రాల ద్వార ధాన్యం కొనుగోళ ..మండలంలో ధాన్యం కొనుగోళ్ల కోసం 13 కేంద్రాలను ఏర్పాటు చేసారు. అందులో ఐకేపీ 4, పీఏసీఏఎస్ 10 కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలకు తూకాల కాంటాలు, మ్యాచర్ మిషనలను పంపించారు. 10 పీఏసీఏస్ కేంద్రాల్లోని మండల కేంద్రంతోపాటు వాసాలమర్రి, పెద్దతండ, పల్లెపహాడ్, వీరారెడ్డిపల్లి, నాగాయపల్లి, తిర్మలాపూర్ కేంద్రాల్లో బీహర్ కూలీలను హమాలీలుగా నియమించగా ముల్కలపల్లి, గందమల్ల, చిన్నలక్ష్మాపూర్ గ్రామాల్లో స్థానిక హమాలీలను నిమించారు. మండలంలోని వీరారెడ్డిపల్లి, తుర్కపల్లి, ముల్కలపల్లి గ్రామాల్లోని కేంద్రాల్లో హమాలీలను ఏర్పాటు చేయడంలో ముందు కొంత జాప్యం జరిగింది. దీంతో ఆ కేంద్రాల్లో ధాన్యం నిల్వలు అధికంగా కనిపిస్తున్నాయి. అంతే కాకుండా కోనుగోలు కేంద్రాల్లో క్రమ పద్ధతిలో కొనుగోళ్లు చేపట్టడం లేదని, ముందు వచ్చిన రైతులను కాకుండా తర్వాత వచ్చిన రైతుల వడ్లకు తూకం వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.కేంద్రానికి ధాన్యం తెచ్చి 15 రోజులైంది ధాన్యం కొనుగోలు కేంద్రంలో వెంటనే ధాన్యానికి తూకం వేయాలి. 15 రోజులు క్రితం ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చాను. ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పారపట్టి తూకం వేసేందుకు సిద్ధం చేశాను. తూకం వేయకపోవడంతో రోజు ?వరి కుప్పల వద్ద కాపాలా కాయాల్సి వస్తోంది. వర్షం పడితే మళ్లీ ఆరబెట్టాల్సిన పరిస్థితి వస్తుంది కాబట్టి అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి.గోదాంకు లోడ్ తెచ్చి మూడు రోజులైంది మండలంలోని వాసాలమర్రి పీఏసీఏస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి ?రామపురం గోదాంకు ధాన్యం లోడ్ తెచ్చాను. ఇక్కడ వెంట నే అనలోడ్ కావడం లేదు. మూడు రోజులు పడుతోంది. దీంతో లారీ టైర్లు దెబ్బ తినే ప్రమాదముంది. ఇక్కడ భోజన వసతి కూడా లేదు. భోజనం కోసం హొటళ్లకు వెళ్లాల్సి వస్తోంది. అధికారులు స్పందించి లారీలు వెంటనే అనలోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

# వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

**నారాయణపేట-నవభూమి :**నారాయణపేట జిల్లా వ్యాప్తంగా శనివారం వివిధ సంఘటనల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ మార్గంలో గుర్మిట్కల్‌కు వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు గుర్మిట్కల్ నుంచి పేటకు వస్తున్న జీపు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో జీపులో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందారు. మక్తల్ పట్టణంలో బైక్‌పై వెళ్తున్న యువతిని వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో ఆమె ఎగిరిపడి కింద పడింది. ఆ వెంటనే లారీ ఆమె తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఊట్కూర్ మండలం కొల్లూర్ గ్రామంలో వ్యవసాయ కూలీ మాల శంకరప్ప(50) పాత గోడను కూల్చేందుకు వెళ్లగా అది కూలి అక్కడికక్కడే మృతి చెందాడు.కర్ణాటక ఆర్టీసీ బస్సు, జీపు ఢీకొని..జీపును కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా, పలువురు గా యపడ్డారు. ఈ విషాదకర సంఘటన నారా యణపేట జిల్లా ఎక్లాస్‌పూర్ గ్రామ సమీపం లోని కర్ణాటక సరిహద్దులో శనివారం చోటు చేసుకున్నది. నారాయణపేట నుంచి కర్ణాటక వైపు వెళుతున్న కర్ణాటక ఆర్టీసి బస్సు గాజల్‌కోట్రికే నుంచి ఆరుగురు ప్రయాణికులతో నారా యణపేట వైపు వస్తున్న జీపును ఎక్లాస్‌పూర్ గ్రామ రోడ్డు మలుపు వద్ద ఢీకొన్నది. దీంతో జీపులో ఉన్న నారాయణపేట జిల్లా కేంద్రంలోని కుమ్మరివాడకు చెందిన శిరీష(10), కర్ణాటక రాష్ట్రంలోని సీపురం గ్రామానికి చెందిన అనంతమ్మ(50) అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆసుపత్రికి తర లించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ హుసేనప్పను 108 అంబులెన్స్‌లో మహబూబ్ నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. పట్ట ణానికి చెందిన శిరీష మృతితో బంధువుల రోద నలు మిన్నంటాయి. జీపు డ్రైవర్ చిన్న, మల్లికా ర్జున్ అందులో ప్రయాణిస్తున్న కుమ్మరి ఉషన్న, కోటగిరి నరసింహ, కోటగిరి శరణమ్మ, కుమ్మరి బాలకృష్ణలకు కూడా తీవ్ర గాయాలు అయ్యా యి. వారిని జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుప త్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. తీవ్రం గా గాయపడిన కుమ్మరి ఉషన్నను మహబూబ్‌నగర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు.

## గత ప్రభుత్వాన్ని దూషిస్తే సమస్యలు పరిష్కారం కావు...పొన్నం హితవు



**ఎర్రుపాలెం,నవభూమి,మే18 :**కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా టీఆర్ఎస్ ను పదే పదే తిడితే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయా అని సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నంవెంకటేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఆదివారం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో వివిధ పార్టీల నుండి సిపిఎం పార్టీలో చేరినవారికి పొన్నం వెంకటేశ్వరరావు జిల్లావర్గసభ్యులుమాదినేని రమేష్,డివి జన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావుల ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ కండువాలు కప్పిసాదరంగా ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్లనిర్మాణం పేరుతో 10 సంవత్సరాలు సాగదీసిందని అదేబాటలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపనచేస్తుందని విమర్శించారు. అర్హులైన పేదలకు కీలకమైన ఇందిరమ్మ పథకం వర్తించేలా 5 లక్షలలబ్ధిచేకూర్చేలా ఇళ్లు మంజూరు చేయాలన్నారు.నూతన పెన్షన్లు అమలుపరచాలని,4000 రూపా యలకు పెంచాలని,కార్డులేనిప్రతి పేదవారి కి కొత్తపెన్షన్ మంజూరు,మహాలక్ష్మిపథ కంకిందమహిళలకు2,500 రూపాయలు అందించాలన్నారు.రైతుభరోసా ఆంక్షలు లేకుండాఅమలుపరచాలని,కౌలుదారుకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించాలని పేర్కొన్నారు.6 గ్యారంటీ లను తక్షణమే అమలుపరిచి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచుకుంటే సిపిఎంపార్టీప్రజాసమస్యలపైఅలుపెరగని పోరాటాలుచేసి పరిష్కారం అయ్యేవరకు పోరు సలుపుతామని హెచ్చరించారు.పార్టీ లోచేరినఅయ్యవారిగూడెంసొసైటీ సభ్యు లు తల్లపరెడ్డి ధనలక్ష్మి,తలపరెడ్డి సీతా రామరెడ్డి,తల్లపరెడ్డి వెంకటరెడ్డి,ప్రసన్న తదితరులను పార్టీలో చేర్చుకున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శిమద్దాలప్రభాకరరావు,అయ్యవారిగూడెం సొసైటీసభ్యులు మేడ గాని తిరపతిరావు,గొల్లపూడి శ్రీహరి,నారా యణ,పెద్ద కోటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు హనుమంతరావు, గామాసు జోగ య్య,నాగులవంచవెంకట్రామయ్య,దూదిగం బసవయ్య, చిత్తూరుకిషోర్,వ ందడపు ప్రభాకర్,లాల తదితరులుపాల్గొన్నారు.

## సింధూర్‌కు సంఘీభావంగా భారీ తిరంగా ర్యాలీ





**కొత్తగూడెం మే 18 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి సూపర్ బజార్ సెంటర్ వరకు జాతీయవాదులు కొత్తగూడెంలోని పుర ప్రముఖుల ఆధ్వర్యంలో సైన్యానికి ఆపరేషన్ సింధూర్ సంఘీభావంగా ఆదివారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు చేతబట్టి పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ఉగ్రవాదంపై పోరు కొనసాగుతుందని, పోరు ఆగదని ఈ సందర్భంగా ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో పట్టణ ప్రముఖులు, జాతీయవాదులు ప్రముఖ న్యాయవాది జాతీయ వాది జీవీకే మనోహర్రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, జాతీయవాదులు ఎల్దండి, పూర్ణ, బండి భాస్కర్ బి ఎం ఎస్ జాతీయ నాయకులు మాధవ నాయక్ బిఎంఎస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, న్యాయవా నరేంద్రబాబు క్రీడా సంఘాల నాయకులు గొట్టె పురాధాకృష్ణ, మహేందర్ బిజెపి నేతలు, బలగం శ్రీధర సొప్పరి, క్రాంతి,విద్యాసాగర్, తుంపూరి శివ నరహరి, చిట్టి మల్ల చంద్రశేఖర్ పసుమర్తి అనంతం, కొత్తగూడెంలోని జాతీయవాదులు పుర ప్రముఖులు తదితర పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులు ఎన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

**తల్లాడ, నవభూమి, మే18:** తల్లాడ మండలంలో తల్లాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా కోడూరు నాగేశ్వరరావు, సెక్రటరీగా నంబూరు కనకదుర్గ ప్రసాద్, ట్రెజరర్ గా అనుమోలు సర్వేశ్వరరావు, నూతన తల్లాడ లైన్స్ క్లబ్ సభ్యులు, చార్టెడ్ సభ్యులు, అందరి అనుమతితో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కర్నాటి లక్ష్మారెడ్డి, దారా శ్రీనివాసరావు, ఏమి రెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, బెల్లంకొండ ఆంజనేయులు, శీలం వెంకటరెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వరరావు, నున్న చిన్న తిరుమలరావు, తోట మురళి, పొట్టేటి అంకిరెడ్డి, మొదలగు సభ్యులు నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు వామశాలవాలతొ వారిని సన్మానించడం జరిగింది.

